## క్లుప్తంగా

### బొడ్డెమ్మ వేడుకలు షురూ



నల్లబెల్లి/దుగ్గొండి/రాయపర్తి : నల్లబెల్లి, దుగ్గొండి, రాయపర్తి మండలాల్లోని పలు గ్రామాల్లో బొడ్డెమ్మ వేడుకలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. మహిళలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పుట్టమట్టితో బొడ్డెమ్మను తయారు చేసి పూలతో అలంకరించి ఆడిపాడారు. వృద్ధులు, బాలికలు వయోభేదం లేకుండా బొడ్డెమ్మ ఆడి సందడి చేశారు.

### వన మహోత్సవం



నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం వన మహోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బాలాజీరావు, విద్యార్థులు కలిసి 50 మొక్కలను నాటారు. అనంతరం బాలాజీరావు మాట్లాడారు. విద్యార్థులు రెండు చొప్పున మొక్కలను పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్, మాధవి, మొగిలి, రమాదేవి, వీర గోని స్వప్న, చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జాహెద్ తదితరులుపాల్గొన్నారు.

### ముళ్లపొదల తొలగింపు



దుగ్గొండి : మండల కేంద్రం నుంచి గోపాలపురం దిశగా ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను బీజేపీ గోపాలపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తొలగింపజేశారు. ఈ సందర్భంగా నాయకులు ముప్పారపు జగదీశ్ మాట్లాడారు. ముళ్లపొదలు పెరిగి రోడ్డుకు సగం మేర విస్తరించి ప్రయాణికులు ఇబ్బంది పడుతుండగా అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సొంత డబ్బుతో డోజర్ సమకూర్చి ముళ్లపొదలు తొలగింపజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తిమ్మాపురం శ్రీనివాస్, నీలం రాజు, రవిశంకర్, ముప్పారపు రాజు, సోనబోయిన నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

### కరపత్రాల ఆవిష్కరణ

నర్సంపేట : ఈనెల 27న నిజామాబాద్‌లో నిర్వహించనున్న ఏఐటీయూసీ రాష్ట్ర రెండో మహాసభ కరపత్రాలను పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రాష్ట్ర కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహాసభకు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అక్కపెల్లి రమేశ్, నాయకులు బొల్లం ప్రసాద్, వైనాల యాకయ్య, పిట్టల సదానందం, సుదాకర్, పిడుగు మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

### 'బీసీ రిజర్వేషన్లను కేంద్రం అడ్డుకుంటోంది'

సంగెం : కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటోందని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ఇస్మాయిల్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం ఇస్మాయిల్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడంతోపాటు రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గోనె రాంచందర్, సురేశ్, వెంకన్న, సంధ్య, లలిత, యాదగిరి, రమేశ్, వెంకటేశ్, సాంబయ్య, శ్రీనివాస్, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

### 'ఎస్టీ' నుంచి తొలగించొద్దు

గీసుకొండ : లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించొద్దని బంజారా నాయకులు జాటోతు రాఘవేంద్ర, కేలోతు స్వామి, రేవంత్ రాథోడ్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని కొమ్మాలలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయ సమీపంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, సోయం బాబూరావు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని వారు ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకే కోర్టులో ఎమ్మెల్యేలు పిటిషన్ వేశారా? అని ప్రశ్నించారు. ఈ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ మౌనం వీడాలన్నారు. సమావేశంలో నాయకులు హరి నాయక్, నిమ్మ నాయక్, వాంకుడోతు తిరుపతి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రికి రోగుల తాకిడి

● ఓపీకి రోజూ 600–700 మంది



ఓపీలో చూపించుకునేందు కోసం క్యూలో నిల్చున్న రోగులు

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి రోగుల తాకిడి నానాటికీ పెరుగుతోంది. వర్షాకాలం నేపథ్యంలో పల్లెల్లో డెంగీ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతుండడంతో ఓపీ రోజూ 600–700 దాకా నమోదవుతోందని తెలుస్తోంది. ఐపీ సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కాగా ఆస్పత్రిలో వైద్యులున్నా ఆక్సిజన్ బెడ్లు, ఆక్సిజన్ ప్లాంట్, సర్జికల్ యంత్రాలు, డెంగీ వంటి విష జ్వరాల నిర్ధారణకు అవసరమైన పరికరాలు లేక సకాలంలో వైద్యసేవలు అందించలేక పలువురిని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి రెఫర్ చేస్తున్న పరిస్థితి నెలకొంది.

నర్సంపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి నర్సంపేట డివిజన్‌లోని ఆరు మండలాలతోపాటు సంగెం, పర్వతగిరి మండలాల నుంచే కాకుండా మహబూబాబాద్ జిల్లా పరిధిలోని కొత్తగూడ, గంగారం గూడూరు, ములుగు జిల్లాకు చెందిన మల్లంపల్లి మండలం నుంచి రోగులకు వస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఇంటింటా సర్వే నిర్వహిస్తూ జ్వర పీడితులకు మందులు అందిస్తున్నా నర్సంపేట ఆస్పత్రికి రోగులు పోటెత్తుతున్న పరిస్థితి కనపడుతోంది. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు సత్వరమే పరీక్షలు నిర్వహించి మందులు సైతం అందిస్తున్నారు. కొన్ని రకాల పరీక్షలు చేసే అవకాశం లేకపోవడంతో తెలంగాణ డయాగ్నిసిస్ట్ హబ్‌కు రక్త పూతలు పంపించి డెంగీ, ప్లేట్‌లెట్ వంటి పరీక్షలు చేయిస్తున్నారు.

**నెలవారీగా ఓపీ, ఐపీ వివరాలు**

| నెల | ఓపీ | ఐపీ |
|---|---|---|
| జనవరి | 7949 | 720 |
| ఫిబ్రవరి | 8061 | 735 |
| మార్చి | 7605 | 776 |
| ఏప్రిల్ | 10563 | 815 |
| మే | 11969 | 920 |
| జూన్ | 11933 | 931 |
| జూలై | 14008 | 938 |
| ఆగస్టు | 15320 | 1120 |
| సెప్టెంబర్ | 4850 | 320 |

**సీటీ స్కానింగ్ సేవలు ప్రారంభం**

ఆస్పత్రిలో సీటీ స్కానింగ్ సేవలను ఈనెల 4వ తేదీన స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్యశారద ప్రారంభించిన విషయం తెలిసిందే. సీటీ స్కానింగ్ కోసం ఎక్కువగా వరంగల్, హన్మకొండ, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండగా స్థానికంగా సేవలు అందుబాటులోకి రావడంతో రోగులకు ఊరట కలుగుతోంది.



రక్తపరీక్షల కోసం క్యూలైన్ నిల్చున్న రోగులు

**మెరుగైన వైద్యం**



పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం. కొత్త భవనంలో ఐపీ (ఇన్ పేషెంట్) సౌకర్యాలను మెరుగుపరుస్తున్నాం. డెంగీ, టైఫాయిడ్ వంటి వాటికి టీ–హబ్ నుంచి పరీక్ష చేయించి రిపోర్టుల ఆధారంగా చికిత్స అందిస్తున్నాం. సీబీపీ, హిమోగ్రామ్, ప్లేట్‌లెట్ల కౌంటింగ్ పరీక్షలు చేయిస్తున్నాం. ఉన్న పరికరాలను వినియోగిస్తున్నాం.

– డాక్టర్ కిషన్, ఆస్పత్రి సూపరింటెండెంట్

## విద్యార్థులకు చట్టాలపై అవగాహనే ధ్యేయం



అవగాహన కల్పిస్తున్న హర్షిత

నర్సంపేట : విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వ పాఠశాలల్లో బాలసభ నిర్వహిస్తున్నట్టు జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ హర్షిత తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన బాలసభకు ఆమె హాజరై మాట్లాడారు. పోక్సో, బాల్య వివాహ నిరోధక చట్టాలతోపాటు 1098, 181, 14567, 1930 హెల్ప్‌లైన్ నంబర్ల గురించి వివరించారు. విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో ఎలాంటి కష్టాలు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుతారని చెప్పారు. కార్యక్రమంలో సఖి కేంద్రం కేస్ వర్కర్ తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రెండో జత యూనిఫామ్ పంపిణీ



సాక్షి ఎఫెక్ట్..

నల్లబెల్లి : ఒకే జత యూనిఫామ్ అందుకున్న మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంఈఓ అనురాధ, ఏపీఎం సుధాకర్ శుక్రవారం రెండో జత యూనిఫామ్ పంపిణీ చేశారు. 'యూనిఫామ్.. ఒకే జత' శీర్షికతో ఈనెల 10న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నందిగామ హైస్కూల్‌లో విద్యార్థులకు యూనిఫామ్ అందజేసి మాట్లాడారు. మండలంలోని అన్ని స్కూళ్ల విద్యార్థులు రెండు జతలు చొప్పున అందుతాయని తెలిపారు.

## జీపీఓల ఉద్యోగ బాధ్యతల స్వీకరణ



నల్లబెల్లి : తహసీల్దార్ ముప్పు కృష్ణను సన్మానిస్తున్న జీపీఓలు

నల్లబెల్లి/పర్వతగిరి : నల్లబెల్లి, పర్వతగిరి మండలాల్లో గ్రామ పాలన అధికారులు (జీపీఓ) శుక్రవారం ఉద్యోగం బాధ్యతలు స్వీకరించారు. నల్లబెల్లిలో జీపీఓలు తహసీల్దార్ ముప్పు కృష్ణను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. పర్వతగిరిలో జీపీఓలు తహసీల్దార్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగాల్లో చేరిక పత్రం అందజేశారు. వడ్లకొండకు ఎల్. వెంకటయ్య, బూర్గుమడ్లకు అనిల్, చింతనెక్కొండ మొయినుద్దీన్‌ఖాన్, ఏనుగల్–1 రమేష్, ఏనుగల్–2 శ్రీరాములు, గోపనపల్లి అరుణ, కల్లెడ నర్సయ్య, కొంకపాక ఎల్లయ్య, పర్వతగిరి–1 స్నేహలత, పర్వతగిరి–2 రమేశ్, తురుకల సోమారానికి సారంగపాణి, అన్నారం గ్రామానికి రాజు, చౌటపల్లికి యాకయ్య ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.



పర్వతగిరి : తహసీల్దార్‌కు లేఖ ఇస్తున్న జీపీఓలు

## సీతారాం ఏచూరికి ఘన నివాళి



నర్సంపేట : నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సంపేట : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించిన సీతారాం ఏచూరికి ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని వరంగల్ రోడ్డు జంక్షన్‌లో ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పార్టీ పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడారు. సీతారాం ఏచూరి అందించిన సేవలను కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు. సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, బుర్రి ఆంజనేయులు, జినుకల చంద్రమౌళి, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, లక్క రాజు, బి.లక్ష్మి, ఉదయగిరి సరిత, ఐటి పాముల వెంకన్న, గనిపాక విలియం కేరీ, పస్తం ఎల్లయ్య, వీరన్న, ప్రశాంత్, నర్సింహరాములు, తదితరులు పాల్గొన్నారు.

**ఇటుకాలపల్లిలో**

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లిలో సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య, తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి అన్వర్, నాయకులు పెండ్యాల సారయ్య, గోనె మల్లారెడ్డి, బస్కె మొగిలి, వనాచారి, దేశిని నగేశ్, కొమ్మాలు, పిట్టల రవి, తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం పట్టివేత

నర్సంపేట : చెన్నారావుపేట మండల కేంద్రంలోని మాచర్ల ఎల్లగౌడ్ ఇంటి ఆవరణలో అక్రమంగా నిల్వ చేసిన పది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేశ్‌రెడ్డి మాట్లాడారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్టు సమాచారం అందడంతో దాడి చేసి స్వాధీనం చేసుకుని పౌర సరఫరాల శాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. దాడిలో ఏఎస్సై లక్ష్మణమూర్తి, హెడ్‌కానిస్టేబుల్ ఇస్తారి, కానిస్టేబుల్ క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

### కేన్సర్‌పై అవగాహన

నర్సంపేట రూరల్ : సమాజంలోని ప్రతిఒక్కరికీ కేన్సర్‌పై అవగాహన అవసరమని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జానకి తెలిపారు. మండలంలోని ఆ కళాశాలలో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ఇస్కాన్ కేంద్రం సహకారంతో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె అతిథిగా హాజరై మాట్లాడారు. క్యాన్సర్ నిర్మూలనపై ప్రసంగించారు. నివారణ, ఆరోగ్యవంతమైన జీవన విధానం, తదితరాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సందీప్, కోఆర్డినేటర్ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

### గౌడ సంఘం అధ్యక్షుడిగా దేవేందర్



నల్లబెల్లి : మండలంలోని బొల్లోనిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడిగా కోటగిరి దేవేందర్‌ను ఎన్నుకున్నట్టు బొల్లోనిపల్లి కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు గట్టు సమ్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా తిప్పని సాంబయ్య, ఉపాధ్యక్షుడిగా గాజర్ల రాజు, కోశాధికారిగా కోటగిరి రమేశ్, కార్యదర్శిగా తిప్పని సంపత్, సభ్యులుగా గాజర్ల రామచంద్రు, బొడిగ రాజు, గాజర్ల సారంగపాణి, బొడిగె సాంబయ్య, గట్టు సారయ్య ఎన్నికై నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో దేవేందర్ మీడియాతో మాట్లాడారు. సంఘం భలోపేతానికి, గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

### డిగ్రీలో స్పాట్ అడ్మిషన్

నర్సంపేట : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈనెల 15, 16 తేదీల్లో స్పాట్ అడ్మిషన్ ఇవ్వనున్నట్టు ప్రిన్సిపాల్ మల్లం నవీన్ తెలిపారు. సీట్ల వివరాలు దోస్త్ వెబ్‌సైట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. స్థానికులు, స్థానికేతరులు ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు కోఆర్డినేటర్ పూర్ణచందర్‌ను ఒరిజినల్ సర్టిఫికెట్లతో సంప్రదించాలని కోరారు.

### నాటుసారా స్వాధీనం

వర్ధన్నపేట : పట్టణంలోని బస్టాండ్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బానోతు రమాదేవిని అదుపులోకి తీసుకుని ఆమె నుంచి 10 లీటర్ల నాటుసారాతోపాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ స్వరూప తెలిపారు. రమాదేవిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్టు చెప్పారు.

### హిందీ భాషాదినోత్సవం

దుగ్గొండి : మండలంలోని పలు ప్రభుత్వ స్కూళ్లలో హిందీ భాషాదినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు భాషాంశాల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామస్వామి, ఉపాధ్యాయులు సునీత, సంధ్యారాణి, మహేశ్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

### బియ్యం, సరుకుల అందజేత

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లికి చెందిన బల్ల భిక్షపతి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం బియ్యం, ఆయిల్ ప్యాకెట్ అందజేశారు. తొలుత పరామర్శించారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ బండి రాజ్‌కుమార్, సభ్యులు నాగరాజు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

వర్ధన్నపేట : మండలంలోని దమ్మన్నపేట గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో శుక్రవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ జోనల్ చైర్మన్ చొప్పరి సోమయ్య మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పరికిపండ్ల వేణు, సెక్రటరీ వైద్యం రాజగోపాల్, సభ్యులు యాదవ్‌రెడ్డి, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు సదానందం, సంపత్, వినోద్, ప్రభ, సోమయ్య, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

### యువకుడి అదృశ్యం



వినీశ్ (ఫైల్)

గీసుకొండ : మండలంలోని ఊకల్ హవేలీకి చెందిన చిలువేరి వినీశ్ శుక్రవారం ఉదయం నుంచి కనిపించడం లేదని బంధువుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు సీఐ మహేందర్ తెలిపారు. వినీశ్ 23 ఏళ్ల వయస్సు, చామన ఛాయ రంగు, 6.3 అడుగుల ఎత్తు ఉంటాడని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వ్యక్తులు సమాచారం అందించాలని కోరారు.

# నిర్మాణాల్లో నిబంధనలు తప్పనిసరి

● ఎంపీడీఓ మాలోతు శంకర్‌నాయక్



నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకర్

పర్వతగిరి : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 400–600 చదరపు అడుగుల వరకు ఇంటి నిర్మాణం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నిర్మాణ దశను బట్టి బిల్లులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, కారోబార్ మేడిశెట్టి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న యూరియా కష్టాలు



వర్ధన్నపేట : గ్రోమోర్ సెంటర్ వద్ద బారులు దీరిన రైతులు

వర్ధన్నపేట/దుగ్గొండి/నెక్కొండ/నల్లబెల్లి/సంగెం : జిల్లాలోని పలు మండలాల్లో రైతుల యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. వర్ధన్నపేటలోని గ్రోమోర్ సెంటర్ వద్ద శుక్రవారం ఉదయం నుంచే రైతులు బారులు దీరారు. దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలోని గ్రోమోర్ సెంటర్‌కు 12 టన్నులు (166 బస్తాలు) యూరియా గురువారం రాత్రి రాగా రైతులు శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల నుంచే మందపల్లి సహకార సంఘ కార్యాలయం ముందు బారులుదీరగా ఎస్సై రణధీర్‌రెడ్డి, ఏఓ మాధవి ఉదయం 5 గంటల నుంచే పోలీసు బందోబస్తు నడుమ స్వయంగా టోకెన్లు అందించారు. నెక్కొండ రైతు వేదిక వద్దకు యూరియా కోసం వచ్చిన రైతులు యూరియా రావడం లేదని తెలిసి స్థానిక వ్యవసాయ మార్కెట్ గేటు సమీపంలోని నెక్కొండ–నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఎస్సై మహేందర్ అక్కడకు చేరుకుని రైతులను శాంతింపజేసి ధర్నా విరమింపజేసి ఇళ్లకు పంపించారు. యూరియా కోసం నల్లబెల్లిలోని ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి రాస్తారోకో చేయగా దళిత సంఘాల నాయకులు బొట్ల నరేశ్, బట్టు సాంబయ్య చేరుకుని సమస్యను ఫోన్‌లో కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్లారు. సంగెంలోని గ్రోమోర్ కేంద్రానికి యూరియా రాగా పోలీసుల పహారా మధ్య అధికారులకు రైతులకు ఒకటి చొప్పున యూరియా బస్తా అందించారు.



నెక్కొండ : రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు



దుగ్గొండి : టోకెన్లు అందిస్తున్న ఎస్సై రణధీర్‌రెడ్డి

# కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నర్సంపేట : కమిటీ బాధ్యులతో మండల అధ్యక్షుడు సిద్దన రమేశ్

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని చెరువు కొమ్ముతండాలో కాంగ్రెస్ గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన రమేశ్ వివరాలు వెల్లడించారు. అధ్యక్షుడిగా భూక్య రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా కొర్ర ముస్తా నాయక్, బోడ శ్రీను, ఉపాధ్యక్షులుగా బోడ రెడ్డి, వాంకుడోత్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా భూక్య వస్రామ్, కార్యదర్శిగా భూక్య రవి, కోశాధికారిగా బోడ బాలు ఎన్నికై నట్టు తెలిపారు. అనంతరం రమేశ్ మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరేసేలా కార్యకర్తలు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ సెల్ గ్రామ కమిటీల..**

వర్ధన్నపేట : మండలంలోని అంబేడ్కర్ నగర్, బండౌతాపురం గ్రామాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీలను వర్ధన్నపేట అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య ప్రకటించారు. అంబేడ్కర్ నగర్ కమిటీకి అధ్యక్షుడిగా తాటికాయల అనిల్, ఉపాధ్యక్షుడుగా మారెపల్లి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అనపర్తి శోభన్‌బాబు, కోశాధికారిగా గురుశాల రమేశ్, కార్యదర్శిగా కొత్తూరు రంజిత్‌ని ఎన్నుకున్నట్టు తెలిపారు. బండౌతపురం కమిటీ అధ్యక్షుడిగా మరిపెల్లి భాస్కర్, ఉపాధ్యక్షుడిగా మరిపెల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా మరిపెల్లి కృష్ణ, కోశాధికారిగా రాజును ఎన్నుకున్నట్టు చెప్పారు. అనతరం కొత్తగా ఎన్నికైన కమిటీ బాధ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు ఎల్లయ్య, దశరథం తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట : కండువా కప్పుతున్న సమ్మయ్య

### రిజర్వేషన్ల పెంపు హర్షణీయం

పర్వతగిరి : బీసీలకు రిజర్వేషన్ 42 శాతానికి పెంచడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు, ఐనవోలు ఆలయ కమిటీ డైరెక్టర్ బందెల వెంకన్న తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ రిజర్వేషన్ల కాప్ ఎత్తివేస్తూ రిజర్వేషన్లు అమలు చేసేందుకు గవర్నర్ బిల్లు ఆమోదించడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సమావేశంలో నాయకులు కత్తుల వెంకటేశ్వర్లు, కొమురయ్య, ఆడెపు కుమారస్వామి, కత్తుల శ్రీశైలం, రవీందర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

### 15న మహాధర్నా

నర్సంపేట : వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీన తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్ కోరారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నారావుపేటలో ధర్నాకు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు బొమ్మెర రవీందర్, నాయకులు పసునూరి యాకోబు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.